రాప్తాడు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

డీఎస్పీకి టీడీపీ నాయకుల ఫిర్యాదు

విశాలాంధ్ర - గూడూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుపై అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, అతని అనువరులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి చెంచు రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరులో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డికి గూడూరు టిడిపి పట్టణ కమిటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొంత కాలంగా సోషల్ మీడియాలో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, అతని అనుచరులు తెలుగుదేశం పార్టీ నాయకులను అసభ్యకరంగా తిడుతూ విడియోలు, పోస్టింగులు చేయడానికి గూడూరు టీడీపీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులను మర్డర్లు చేయించేవారని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన అధికారులు వ్యాఖ్యానించడం దారుణమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇజ్రాయిల్ కుమార్, శ్రీనివాసులు వెంకటేశ్వర రాజు చంద్ర మౌళి, అమరేంద్ర నాయుడు, కొటేశ్వరరావు, చిన్న, సద్దాం హుస్సేన్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించండి :టిడిపి

విశాలాంధ్ర-వెంకటగిరి: దిశా సువ్వెక్కడ ఆడబిడ్డలు ఆట బొమ్మలు కాదు పోలీసులే రాజకీయనాయకులా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపుమేరకు ఇంచార్జ్ వర్యులు కురుగుంట్ల రామకృష్ణ సూచనల ప్రకారం తిరుపతి పార్లమెంట్ పరిధిలో వెంకటగిరి నియోజకవర్గం లో పట్టణ 5వ వార్డు నందు తెలుగుమహిళలు పట్టణ అధ్యక్షుడు గంగాధర్ పట్టణ అధ్యక్షురాలు మాధవి, వార్డ్ ఇంచార్జ్ మల్లారం లక్ష్మి, బాల నాగమ్మ ఆధ్వర్యంలో మాటా మంతి కార్యక్రమము జరిగింది.ముఖ్యఅతిథిగా తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, నియోజకవర్గ అధ్యక్షురాలు రుద్రాక్షల కౌసల్యమ్మ హాజరయ్యారు. సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో మహిళలకు రక్షణ లేదంటూ ఇస్తానుసారంగా దాడులు హత్యలు దౌర్జన్యాలు నిత్యకృత్యం అయ్యాయని అత్యాచారాలు హత్యలతో మహిళలు బెంబేలెత్తిపోతున్నారని రోజురోజుకు ఆడవాళ్ళ మీద శారీరకంగా మానసికంగానూ దాడులు దౌర్జన్యాలు జరుగుతుంటే ఈ ప్రభుత్వం నిద్రావస్థలో ఉందన్నారు అత్యాచారాలతో హత్యలతో బలయిన ఏఒక్క కుటుంబానికి కూడా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తి చేశారు తెలుగుమహిళలు మహిళా సమస్య లు చర్చిస్తూ ఉండగా ఈ వార్డు కౌన్సిలర్ (నారీ శేఖర్) భార్య నారీ షమీనా వచ్చి తన భాదలు చెప్పుకొని కన్నీళ్ల పర్య తమయ్యిందిలి, తన భర్త వేధింపులు తట్టుకోలేక నానాకష్టాలు పడుతున్నానని వాపోయారు ఆఖరికి ఆ బాధలు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నాలు కూడా చాలా సార్లు చేసుకున్నారని నా బిడ్డ భవిష్యత్తు ఏంటో అగమ్య గోచరంగా ఉందని కన్నీళ్లతో మొరపెట్టుకున్నారు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగితే కనీసం కేసు కూడా ఫైల్ చేయలేదన్నారు.

జిల్లా జూడో పోటీలు ప్రారంభించిన రాజేష్, భానుప్రకాష్ రెడ్డి, శ్రీదేవి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చిత్తూరు జిల్లా జూనియర్ జూడో పోటీలను మంగళవారం యస్.పి.జె.యస్.యం హైస్కూల్ నందు జిల్లా జూడో గౌరవాధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, ఇంచార్జ్ హెచ్.యం శ్రీదేవి, పిడి సుధా అథిదులుగా విచ్చేసి ప్రారంభించారు. జిల్లా నలుమూలలనుండి 70 మంది, మా స్కూల్ నందు జిల్లా జట్టు ఎంపికచేయడం ఆనందంగా ఉందని హెచ్యం శ్రీదేవి అన్నారు. డిసెంబర్ 3 నుండి 5 వరకు కాకినాడలో జరుగు రాష్ట్రస్థాయి జూనియర్ జూడో ఛాంపియన్ షిప్ లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు బంగారు పతకాలు సాధించి జిల్లా ను ఛాంపియన్ గా నిలిపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని అశీర్వదించారు. రాజేష్, భానుప్రకాష్ రెడ్డి లు, జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో సాప్ జూడో కోచ్ గోపి,హరి క్రిష్ణ, మురళి నాయక్ లు జట్టు ఎంపిక జరిగింది.ఎంపికైన జట్టు బాలికలు :రాగదీపిక, కళ్యాణి, హిందు, అంజలి, నేత్ర, బబిత, లావణ్య, లలిత. బాలురు : మునీశ్వర్, ఆదిశేసు, వంశీ క్రిష్ణ, నంద కుమార్, గణేష్, పార్థసారధి, కళ్యాణ్, విష్ణు వర్ధన్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు: ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: రాష్ట్రంలో ప్రతి కుటుంబం అభివృద్దే అభిమతంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు.చంద్రగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా సీఎం జగన్ స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నారని వెల్లడించారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం వెంకటపతి నగర్ పంచాయతీలో ఎంపీపీ గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డికి సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్(చిన్ని యాదవ్) ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. మహా పాదయాత్రలో ఎంపీపీ కి పూల బాట వేశారు. గడప గడపలో మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలికారు. ఎంపీపీ మోహిత్ రెడ్డి ప్రజలతో ఆత్మీయంగా పలకరిస్తూ మమేకమయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటికెళ్ళి వారు పొందుతున్న లబ్దిని తెలియజేశారు. అందుకు సంబంధించి బుక్ లెట్ లను అందజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ఎంపీపీ మోహిత్ రెడ్డికి ప్రజలు అడుగడుగున నీరాజనాలు పలికారు. రిక్షా కాలనీ, వెంకటపతినగర్ లో ఎంపీపీ చేపట్టిన మహాపాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అంతకుముందు రిక్షా కాలనీ, వెంకటపతి నగర్ లలో ఆలయాలలో మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్రలో అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీపీ చిన్నారులతో ముచ్చటించారు. గడప గడప కార్యక్రమంలో చంటి పిల్లలను ముద్దాడుతూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్, సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్(చిన్ని యాదవ్), ఉప సర్పంచ్ ఆర్ముగం, ఎంపీటీసీ నారాయణమ్మ, నాయకులు వీర నారాయణ రెడ్డి, వార్డు మెంబర్లు నాగురు, జనార్థన్, వెంకటేష్, నాయకులు శ్రీను, రవి, దాము, ప్రేమ చంద్ పాల్గొన్నారు.

చంద్రగిరిలో విచ్చలవిడిగా డ్రగ్స్ అమ్మకాలు: బాలికలనూ వదలని మాఫియా

విశాలాంధ్ర -చంద్రగిరి: చంద్రగిరిలో మత్తుపదార్థాల ముఖ్యం గా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గంజాయి విక్రయం జీవనోపాధిగా చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో ని బాలికలకు సైతం విక్రయిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. దీంతో మత్తు పదార్థాలు ముఖ్యంగా ఈ ప్రాంతంలో సులభంగా దొరికే గంజాయికి యువత అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వైకాపా నాయకులకు విద్యార్థిని విద్యార్థులే టార్గెట్, వారిని మత్తు పదార్థాలకు బానిస చేసి ఆ పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చంద్రగిరిలో సోమవారం పాఠశాల అమ్మాయి గంజాయి సేవించిన సంఘటన చోటు చేసుకుంది. చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదివితే ఓ దళిత విద్యార్థినికి గత కొద్ది రోజులుగా మభ్యపెట్టి గంజాయికి అలవాటు చేసి పాఠశాలకు ఎదురుగా ఉంటున్న వైకాపా నాయకుడి టీ షాపులోనే కూర్చోబెట్టి సిగరెట్టులో అమర్చిన బంగాకు తాగించేవారని అమ్మాయి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సోమవారం ఆ అమ్మాయి పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చి స్కూల్ బ్యాగ్ ఇంట్లో పెట్టి తిరిగి వెళ్లి ఎంతసేపటికి ఇంటికి రాకపోయేసరికి తండ్రి వెతుక్కుంటూ వచ్చి ఆయనకు అందిన సమాచారం మేరకు పాఠశాల ఎదురుగా ఉంటున్న టీ షాప్ యజమాని అయిన ఎం. నవీన్ రెడ్డి మా అమ్మాయికి గంజాయి అలవాటు చేయించి రెండు గంటలపాటు తన షాపులోనే ఉంచుకున్నారని ఆ అమ్మాయి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీ షాప్ యజమాని అయిన నవీన్ రెడ్డి నా కుమార్తెకు ఎలా సిగరెట్ ఇస్తావు అని అడగగా ఆ అమ్మాయే కాదు ఎవరడిగినా సిగరెట్టు ఇచ్చేదే మీ వల్ల అయింది చేసుకోండి అంటూ దురుసుగా కులం పేరుతో దూషించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ హెూంమంత్రిని కలిసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు

విశాలాంధ్ర - గూడూరు : హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంగళవారం తెలంగాణ హెూమ్ శాఖా మంత్రి ఎండీ. మహబూబ్ అలీని గూడూరుకు చెందిన మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్,ఈద్గా యూత్ నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మగ్దుమ్, ఈద్గా యూత్ అధ్యక్షుడు షబ్బీర్ లు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రికి వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలో వెలసిఉన్న హజరత్ కరీముల్లా షా ఖాదరి కసుమూరు దర్గాను, ఏఎస్ పేటలోని హజరత్ నాయబ్ రసూల్ ఔలియా వారి దర్గాలను సందర్శించాలని కోరారు. అనంతరం ప్రత్యేక దువా చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మగ్దుమ్, ఈద్గా యూత్ అధ్యక్షుడు షబ్బీర్, దర్గా వెల్ఫేర్ కమిటీ కార్యదర్శి షానవాజ్, ఈద్గా యూత్ కార్యదర్శి యస్దానిలు పాల్గొన్నారు.

గుడిసెలు లేని కాలనీలను చూడటానికే జగనన్న లేఅవుట్లు:కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు:పూరి గుడిసెలు లేని కాలనీలను చూడడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న లే అవుట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు.మంగళవారం మండల పరిధిలోని రాజగోపాలపురం సచివాలయ పరిధిలోని యానాది కాలనీ, పివిపురం సచివాలయ పరిధిలోని రేపల్లెవాడ దళితవాడ,పివిపురం తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన,గ్రామ సర్పంచ్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గడపగడపకు మనకు ప్రభుత్వ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బిరేంద్ర వర్మ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాలాజీ రెడ్డి,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మీడియాతో మాట్లాడుతూ రాజగోపాలపురం యానాది కాలనీలో నివసిస్తున్న నిరుపేదలందరికి పక్కా గృహాలను నిర్మిస్తామన్నారు.ఇందుకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లను వెంటనే మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు.ఇప్పటికే జగనన్న కాలనీలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు త్వరగా పూర్తిచేయాలని ఆయన కోరారు.నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నేటి సరఫరా విద్యుత్తు, వీధులు తదితర వసతులను కల్పించాలన్నారు.ఒక్క యానాది కాలంలోనే వివిధ సంక్షేమ పథకాల కింద మూడేళ్లలో 80 లక్షల రూపాయలు లబ్ధిదారులు లబ్ధి పొందినట్టు ఆయన పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు అమల్లో భాగంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ గర్భిణీలకు,పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం మెనులో కూడా మార్పులు చేసిందన్నారు.వచ్చే ఏడాది పండుగ తర్వాత సామాజిక భద్రత పింఛను సొమ్ము పెరుగుతుందన్నారు. తదనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి ఏం మేరకు అందుతుందో ఆరా తీశారు.దీనికి సంబంధించి ఆయా వాలంటీర్లు చదివి వినిపించారు.గడపగడప కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు పలు సమస్యలు ఎదురయ్యాయి.తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, బోర్ వేసి వాటర్ ట్యాంకు నిర్మించి గుక్కెడు నీళ్ల అందించాలని రాజగోపాలపురం ఎస్టి మహిళ కిష్టమ్మ విన్నవించింది.అలాగే తమ నివాసం ఉంటున్న స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎస్టీ వాసులు విన్నవించారు.గతంలో వేసిన బోరు నీళ్లు రాకపోవడం వల్ల కొత్తగా బోరు వేసి తమ కాలానికి తాగునీటి ఇబ్బందులు తొలగించాలని రేపల్లెవాడ దళితులు పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు.తమ పిల్లలు బడిలో చదువుతున్న అమ్మ ఒడి పథకం వర్తింపు చేయలేదని పద్మ విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,ఎంపీటీసీలు బాలయ్య,మోహన్ రెడ్డి,శరవణ, నాగమ్మ , వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,సర్పంచులు వెంకటమ్మ, పోలమ్మ ,రవి రెడ్డి,శేఖర్,జయ మాజీ సర్పంచ్ గోవింద్ స్వామి,వైఎస్ఆర్సిపి నేతలు సురేందర్, వైఎస్ఆర్సిపి నేతలు రమణ,రాబర్ట్,అజిత్, పెద్దిరెడ్డి వంశి రెడ్డి,టెంకాయల కృష్ణయ్య, ఎంపీడీవో విజయ్ కుమారి,రెవిన్యూ డిటి వెంకటేశ్వర్లు,ఎంఈఓ రవి,ఉపాధి ఏపీవో భాస్కర్ అయ్యా, ఇరిగేషన్ ఏ ఈ బాబు, ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి, ఎస్సై వీరాంజనేయులు,పంచాయతీ సెక్రటరీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిరంతర కృషీవలుడు ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి

- -రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్
- -ఉపకులపతికి ఘన సన్మానం
- -ఆచార్య రాజారెడ్డి పాలనలో వర్శిటీ ఎంతో ప్రగతి సాధించిందని కితాబు
- - పలువురి అభినందనలు

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కోనపల్లి రాజారెడ్డి నిరంతర కృషీవలుడని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ కొనియాడారు. ఎస్వీయూ ఉపకులపతిగా ఆచార్య రాజారెడ్డి రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంధర్భంగా వర్శిటీ బోధన సిబ్బంది సంఘం, ఒప్పంద అధ్యాపకుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సెనేట్ హాలు నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రాజారెడ్డిని దుశ్శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ వర్శిటీ అభివృద్దే ప్రధాన అజెండాగా ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య రాజా రెడ్డిని ఎస్వీయూ ఉపకులపతిగా నియమించిన నాటి నుంచి నేటి వరకు వర్శిటీ ప్రగతి, ఉద్యోగుల భద్రత, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే పరితపించే వారని తెలిపారు. వర్శిటీలో సౌకర్యాల మెరుగుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడమేకాకుండ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. రైతు కుటుంబంలో జన్మించిన ఆచార్య రాజారెడ్డి ఎస్వీయూ నుంచే పీజీ, పీహెచ్ డి డిగ్రీలను పొందడమేకాకుండ వర్శిటీలోని సౌత్ ఈస్ట్ ఏషియన్ అండ్ పసిఫిక్ స్టడీస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారని చెప్పారు. ఉత్తమ అధ్యాపకునిగా, పరిశోధకుడిగా, మృదుస్వభావిగా గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు. వర్శిటీలో వివిధ పదవులను సమర్థవంతంగా నిర్వర్తించి మంచి పరిపాలనాదక్షునిగా పేరు పొందారన్నారు. ఉపకులపతిగా ఈ రెండేళ్ల కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన భవనాల నిర్మాణం చేపట్టడమేకాకుండ ఆధునీకీకరణ పనులకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. నాక్ డైరెక్టర్, సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఉపకులపతిగా ఆచార్య రాజారెడ్డి పాలనలో వర్శిటీ ఎంతో ప్రగతి సాధించిందని కితాబిచ్చారు. బోధన సిబ్బంది సంఘం అధ్యక్షులు డాక్టర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆచార్య రాజారెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించడమేకాకుండ ఒప్పంద అధ్యాపకులకు గతంలో ఎ ఉపకులపతి చేయనివిధంగా వేతనాలు పెంచారని కొనియాడారు. ఒప్పంద అధ్యాపకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కల్లూరు కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఐఎస్ కిషోర్ మాట్లాడుతూ ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి ఒప్పంద అధ్యాపకుల అభివృద్ధికి చేసిన కృషి మరువలేని దన్నారు. ఒప్పంద అధ్యాపకులకు 110 జిఓను వర్తింప చేయాలని, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొపెసర్ హెూదా ను కల్పిస్తూ ఏడాది ఆర్డర్ ను ఇచ్చే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

నాక్ ఉత్తమ గ్రేడే లక్ష్యం: ఉపకులపతి

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి నాక్ ఉత్తమ గ్రేడ్ సాధించడమే ప్రధాన లక్ష్యమని వర్శిటీని త్వరలో నాక్ కమిటీ సందర్శించనున్న నేపథ్యంలో ఉద్యోగులు, అధికారుల సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ఉద్యోగుల సహకారం మరువలేనిదని చెప్పారు. వర్శిటీ పాండమిక్ టైంలో కూడా బోధన, పరిశోధనా రంగాలలో ఎన్నో మైలురాళ్ళు అధిగమించిందని, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ లో కూడా ఎంతో కృషి చేసిందని చెప్పారు. ఉన్నత గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయం పనితీరు ఉందన్నారు. భవిష్యత్తులో నిధుల మంజూరు కూడా నాక్ ధృవీకరణపై ఆధారపడి ఉండటం వల్ల గతంలో కంటే మెరుగైన నాక్ గ్రేడ్ సాధిం చేందకు అవసరమైన సదుపాయాలు వర్శిటీలో కల్పిస్తున్నామని తెలిపారు. వర్శిటీలో ఉన్న ప్రతి ఉద్యోగి నాక్ ఉన్నత శ్రేణికోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

పలువురి అభినందనలు:

ఎస్వీయూ ఉపకులపతిగా ఆచార్య రాజారెడ్డి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఒప్పంద అధ్యాపకులు, విద్యావేత్తలు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఆధిపత్య కులాలకు రిజర్వేషన్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆర్థిక బలహీన వర్గాల పేరుతో ఆధిపత్య కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో పది శాతం రిజర్వేష న్లు కల్పించడం 103 వ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దమని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్‌రావు అన్నారు. శ్రీకాళహస్తి మండలం మిట్ట కండ్రిగలో మంగళవారం బీసీల నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు విచ్చేశారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన న్యాయవాది కుంట్రపాక సురేంద్రబాబును బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అనంతరం సమావేశం ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు మాట్లాడుతూ... తరతరాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజలు అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని చెప్పుకుంటూ ఉండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేయడమే కానీ నిధులు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదన్నారు.ఇప్పటివరకు ఎంత చెల్లించారో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు కులాల పేరుతో విభజించి పాలించు అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో బీసీ సంక్షేమ సంఘం తరఫున పార్టీని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. తమ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ అభ్యర్థిగా కుంట్రపాకు సురేంద్రబాబును నిలబెట్టడం జరుగుతుందని బీసీలందరూ ఐక్యమత్యంగా ఉండి ఆయన్ను గెలిపించుకోవాలని శంకరరావు కోరారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం తిరుపతిజిల్లా ఉపాధ్యక్షులుగా సంజాకుల మురళీకృష్ణ, బొడ్డు జయచంద్ర, చలపతి యాదవ్, తిరుపతి నియోజకవర్గ అధ్యక్షులుగా మధు, మీడియా ఇన్చార్జ్ బాలసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా హేమంత్, గూడూరు నియోజకవర్గం అధ్యక్షులుగా ప్రసాద్, నియోజకవర్గ కార్మిక విభాగం కార్యదర్శి సుధాకర్, ఉద్యోగ సంఘం విభాగ కార్యదర్శిగా ఉల్లంగి నాగరాజు, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీగా కందాటి ముని కుమార్, కన్నయ్యకు పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ కే మాధవ్, రాష్ట్ర కార్యదర్శి క్రాంతి కుమార్, భాస్కర్ గౌడ్, దొడ్డిపల్లి మురళి, కోట చంద్రశేఖర్, రవిరెడ్డి, పోలూరు వెంకటరమణయ్య, న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ సేవలు అభినందనీయం

స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ

విశాలాంధ్ర - గూడూరు : విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్ పర్సన్ దేవసేన తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సంబరాల్లో భాగంగా నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వచ్ఛ ఆంధ్ర ఛైర్ పర్సన్ దేవసేన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండి సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గెలుపోటములను సమానంగా చూసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సభ్యులు పురుషోత్తం, శ్రీనివాసులు, రత్నయ్య, చెంచు నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్పీఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా కిషోర్

విశాలాంధ్ర - గూడూరు : నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం మాదిగ, రాష్ట్ర సలహాదారు చిగురుపాటి పవన్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎం ఆర్పీఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా కాల గంధ కిషోర్ ను ఎంపికచేశారు. ఈ సందర్భంగా ఆదూరు రత్నం మాదిగ మాట్లాడుతూ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే విద్యార్థి విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పరిసిపోగు శ్రీనివాసరావు ఆదేశాలను అను సరించి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు కృషిచేసి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ, మండలాల లోనూ విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేయాలని నూతన విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కాల గంధ కిషోర్ కి ఆదేశించామన్నారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కలగంద కిషోర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారు చిగురుపాటి పవన్ మాదిగ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా రాష్ట్ర కార్యదర్శి పారి భాస్కర్ మాదిగ, విద్యార్థి విభాగం నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో కన్నడ సినీ హీరో దర్శన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన వాయులింగేశ్వరుని మంగళవారం కన్నడ సినీ హీరో దర్శన్, బొమ్మనహళ్లి శాసనసభ్యులు సతీష్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి దక్షిణగోపురం వద్ద ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. మొదట వీరు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, సాధన మున్నా రాయల్ పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆ ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు నగరానికి చెందిన బసిరెడ్డి సురేందర్ రెడ్డి దంపతులు ఉభయ దాతలుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన సేవా సమితి సభ్యులు తుమ్మూరు ముని మోహన్ మాట్లాడుతూ ప్రతీ వారం మంగళవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి అనేక మంది దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అనంతరం 600 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు దాతలు వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు, భక్తులు, ఆలయ అన్నదాన సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన రామ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-వెంకటగిరి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నియమించిన విషయం తెలిసిందే. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో వైయస్. జగన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలో పార్టీ పటిష్టతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నేదురుమల్లికి తగు సూచనలు చేసినట్లు తెలిసింది.

డ్రగ్స్ విక్రయించిన నాయకులను అరెస్టు చేయాలి

టవర్ క్లాక్ వద్ద ధర్నా నిర్వహించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -చంద్రగిరి: చంద్రగిరి బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా దుకాణం నడుపుతున్న వైసిపి నాయకుడు నవీన్ రెడ్డి అమ్మాయిలను టాప్ చేస్తూ గంజాయి ఇతర మత్తుమందులకు అలవాటు చేస్తూ గంజాయి ఇతర డ్రగ్స్ ను విక్రయిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. చంద్రగిరి లో టవర్ క్లాక్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రోడ్డుపైన బైఠాయించి ఆందోళన చేశారు. దాదాపు అరగంట పాటు రోడ్డుపైన బైఠాయించడంతో వాహనాలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ధర్నా సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ చంద్రగిరిలో డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని తాము గతంలోని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోలేదని తెలిపారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ వైసిపి నాయకుడు యదేచ్ఛగా గంజాయి మత్తుమందులను విక్రయిస్తున్నారని, పోలీసులకు తెలిసిన పట్టించుకోలేదని ఆరోపించారు. అమ్మాయిలకు డ్రగ్స్ తో కూడిన సిగరెట్లను విక్రయించిన నవీన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నవీన్ రెడ్డిని అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బాధితులతో కలిపి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి గంజాయి విక్రయిస్తూ, ప్రశ్నించిన దళిత కుటుంబ పై దాడికి పాల్పడిన నవీన్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్రమణ్య నాయుడు, పార్టీ నాయకులు గౌస్ బాషా, రమేష్ రెడ్డి , అమ్ములు, ధనంజయ రెడ్డి , మన్సూర్, కన్నయ్య నాయుడు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విఆర్వో పై దాడి-ఇసుక మాఫియా దారుణం

పోలీసులకు ఫిర్యాదు చేసిన వీఆర్వో



విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, పిచ్చినాయుడుపల్లిలో విఆర్వో పై దాడికి పాల్పడింది మట్టి మాఫియా... విఆర్వో సెల్ లాక్కొని అసభ్య పదజాలంతో దూషించారు. సర్వే నెంబరు 1490లో ఆరు ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా విఆర్వో హరి ఫోటోలు తీశాడు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్లు యజమాని శివకోటికి ఫోన్ చేసి ఫోటోలు తీస్తున్నారని సమాచారం అందించారు. క్షణాల్లో అక్కడి చేరుకున్న శివకోటి ఫోటోలు తీస్తున్న విఆర్వో హరి మొబైల్ ఫోన్ లాక్కొని నీ దిక్కున్న చోట చెప్పుకోమని హుకుం జారీ చేశాడు. జరిగిన ఘటన గురించి తహశీల్దార్ శిరీష కు వివరించాడు. విఆర్వో సంఘం ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలి

- భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్హత గల నిరుపేదలకు చిత్తూరు కు సమీపంలోని అనుపల్లి ,బందపల్లి వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చిత్తూరు నగర కార్యదర్శి వి సి గోపినాథ్, పార్టీ సీనియర్ నాయకులు కే.మణీ, పార్టీ కౌన్సిల్ సభ్యులు, శాఖ కార్యదర్శులు బి.ఆరుముగం రెడ్డి, దాసరి చంద్ర, ఏ. జమీలాబీ, కే. విజయ గౌరీ, వి.కోమల,పి. రఘు , పి.గజేంద్ర బాబు, కే.నాగరాజుల బృందం అనుపు కాలనీలను పరిశీలించి లబ్ధిదారులతో కలిసి వాళ్ల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి గోపినాథ్, మణీ, దాసరి చంద్ర,విజయగౌరి లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఒక సెంటర్లో ఒక పేదవాడు గృహ నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వం ఇస్తున్న 1 లక్ష 80,000 లో సిమెంట్‌కు 30 వేల రూపాయలు ఖర్చయితే ఉన్నటువంటి లక్ష 50 వేలు రూపాయలు కడగాలు వేయడానికి మేస్త్రీ లకు సరిపోదని వాపోయారు. ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు చాలక పోవడంతో చాలామంది లబ్ధిదారులు కడగాలివేసి ఇంటి నిర్మాణం చేపట్టక చెట్లు మొలసి పోయిందని ఇబ్బందులకు గురి అవుతున్నారు. మరి కొంతమంది కడగాలు వేయడానికి కూడా చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇల్లు కట్టుకోవడానికి అప్పులు చేసి వడ్డీలు కట్టుకోలేక ఒత్తిడికి గురి అవుతున్నారని ఆవేదన చెందారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక ఇంటి నిర్మాణానికి ప్రతి ఒక్క లబ్దిదారునికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: మదనపల్లెలో బుధవారం జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభను జయప్రదం చేయాలని సర్పంచ్ బడిగినేని సరస్వతి అన్నారు. పులిచెర్ల మండలం పాలెంలో మంగళవారం సీఎం పర్యటనపై వైసిపి నాయకులు మహిళా సంఘాలు వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరూ తరలి వెళ్లామని ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల మునస్వామి, కార్యదర్శి రమేష్ బాబు, వైసిపి నాయకులు మునీశ్వర, సునీల్, వాలంటీర్లు రాజు, వెంకటరమణ, ప్రమీల,రేణుక, చాందిని, అరుణ తదితరులు ఉన్నారు.

ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల యందు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి .బాలయ్య ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. గిరిబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం .బాలరాజు నాయుడు ఎఐటీయుసి నాయకులు జిల్లా కార్యదర్శి కోదండయ్య, గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు,ఏరియా ఆసుపత్రులు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు నుండి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వైద్య ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన తరువాత ఏకగ్రీవంగా నూతన జిల్లా నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా రాధా, కోశాధికారిగా అరుణ్ సెల్వ కుమార్‌లు ఎన్నికయ్యారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీల్లో గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-పాలసముద్రం: మండలంలోని తిరుమల రాజుపురం హై స్కూల్ కు చెందిన విద్యార్థిని అనిత కర్నూల్ లో జరుగుతున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది ఈ సందర్భంగా ఆమెను కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి స్టాఫ్ బాల్ అసోసియన్ సీఈవో వెంకటేష్ జిల్లా ప్రెసిడెంట్ జనార్ధన్ పిడి రమేష్ ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.

'సద్భావన' కు సత్కారం

విశాలాంధ్ర - కార్వేటినగరం : రవీంద్రభారతి లో ధార్మిక జన మోర్చా తెలంగాణ వారు 'సద్భావనే ప్రగతికి సోపానం' అనే అంశంపై 27వ తేదీ ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 40 మంది కవులు పాల్గొన్నారు. ఈ కవి సమ్మేళనానికి కార్వేటినగరం మండలం గంగమాంబాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కరణం గిరిబాబు పాల్గొని తన కవితను వినిపించారు. ఈ సందర్భంగా ధార్మిక జన మోర్చా అధ్యక్షులు సాదిక్ అహ్మద్ తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ , సినీ గేయ రచయిత మరియు నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు డా. మంగళ మక్కపాటి, ధార్మిక జన మోర్చా కన్వీనర్ అబ్దుల్ రషీద్ కరణం గిరిబాబును ప్రత్యేకంగా అభినందించి మెమెంటో, శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ప్రముఖులు తమ సందేశం లో కవులందరూ తమ కవితలతో ప్రజల్ని చైతన్య పరిచి సద్భావన పరిమళాలను వ్యాపింప జేయాలని ఆకాంక్షించారు. కార్వేటినగరం మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్,మరియు ఉపాధ్యాయులు గిరిబాబుకు అభినందనలు తెలియజేశారు.

యల్లంకివారిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం, యల్లంకివారిపల్లిలో మంగళవారం పీలేరు భాస్కర నేత్రాలయ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 62 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి షౌకత్ అలీ భాష కంటి చూపు సమస్యల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీబాబు , వైద్య సిబ్బంది మాధురి ,సోనీ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ

విశాలాంధ్ర-పాలసముద్రం: మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం నాడు డీఎస్పీ రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలని ఏదైనా సమస్యతో వచ్చినప్పుడు మేము మీకు ఉన్నాము అని భరోసా కల్పించి తక్షణం వారి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. అదేవిధంగా తమిళనాడు సరిహద్దులు ప్రాంతం కాబట్టి అక్రమ రవాణాపై ఇసుక మత్తు పదార్థాలు పై ప్రత్యేక నిఘ పెట్టాలన్నారు. తరువాత గ్రామాల్లోకి వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవాలన్నారు .అదేవిధంగా రాత్రిపూట తప్పనిసరిగా గస్తీలు నిర్వహించాలన్నారు. తర్వాత రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్ ఎస్సై సురేష్ ఏఎస్ఐలు చక్రవర్తి మురుగేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: బంగారమ్మ జాతరను పురస్కరించుకుని రెండవ మంగళవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి పాలు, పెరుగు, పసుపు, చందనం, తేనే, నారికేళీ జలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకించారు. అలాగే మహిళా భక్తులు అధిక తరలి వచ్చి పొంగళ్లు వండి, పిండి దీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు. రంగనాథమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై భక్తులు పలువురు పాల్గొన్నారు.

పాడెక్కుతున్న పాడిఆవులు....!!

- ముద్ద చర్మ వ్యాధితో మృత్యువాత
- పశు వైద్యశాలల్లో మందుల కొరత
- సకాలంలో అందని వైద్యం
- దిక్కుతోచని పాడి రైతులు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పశువైద్యాధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా పాడి ఆవులు, ఎద్దులు మృత్యువాత పడి పాడెక్కుతున్న సంఘటన వెదురుకుప్పం మండలంలోని పలు గ్రామాల్లోని పాడి రైతులను కలవరపెడుతోంది.ముద్ద చర్మవ్యాధి(లంపి స్కిన్ డీసీజ్) అనే మహమ్మారి సోకి పశువులు వారం రోజుల వ్యవధిలో చనిపోతున్నాయి.సాధారణంగా ఈవ్యాధి సూక్ష్మాతి సూక్ష్మమైన దోమల వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది.కాగా పిడుదులు, జోరీగలు వలన వేరొక పశువులకు సంక్రమిస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఈ వ్యాధి సోకిన ఆవులకు బొబ్బలు,వాపులు, కాళ్లు పగుళు ,,జ్వరము, మేత తినకపోవడం,వంటి లక్షణాలు ఉంటాయి.ఈ క్రమంలో పాడి రైతులకు అవగాహన లేకుండా సకాలంలో నాణ్యమైన వైద్యం అందక చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదకరమైన చర్మవ్యాధి పక్క రాష్ట్రాలైన ఒరిస్సా, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర లలో ఈ వ్యాధి కొన్ని సంవత్సరాలుగా ఎక్కువగా ఉండేదని ఈ నేపథ్యంలో మన తెలుగు రాష్ట్రాల్లో సుమారు ఏడాది నుంచి ఈ వైరస్ సోకిందని చెబుతున్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని పశువైద్య శాఖను ఆదేశించింది.మండలంలో మొత్తం16009 ఆవులు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రాణాంతకమైన వైరస్ సోకకుండా ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఆ శాఖ పశువులకు వేసి ఉంటే ఈ ప్రమాదం వచ్చేది కాదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ వేయని పరిస్థితి నెలకొంది.వెదురుకుప్పం మండలంలో గత నెల అక్టోబర్ నుంచి ఆ శాఖ వైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు వేయడం ప్రారంభించారు. ఇప్పటికీ ఆ టీకాలు వేస్తున్న కార్యక్రమం కొనసాగుతున్నట్లు స్థానిక అధికారులు చెప్తున్నారు. అయితే ఇప్పటికే మండలంలో జక్కదొన, వేణుగోపాలపురం దళితవాడ ,మాంబేడు, అడపాలబైట ఇండ్లు,కురివి కుప్పం తదితర గ్రామాల్లో ఈ వింత వ్యాధి సోకి ఆవులు చనిపోతున్నట్లు రైతులు చెప్తున్నారు.అయితే ఈ వ్యాధి సోకిన పశువులు కు వైద్య అందించడానికి సరైన మందులు ప్రభుత్వ పశు వైద్యశాలలో అందుబాటులో లేవని, ప్రైవేట్ మెడికల్ షాపులు ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా పశువులను బతికించుకోవాలని ఆశతో ప్రైవేట్ మెడికల్ షాపులు వద్ద మందులు కొని వేలాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ మాయదారి రోగం బాగు కాక చనిపోతున్నాయని అంటున్నారు. రైతులకు జీవనాధారమైన పాడి ఆవులను, ఎద్దులను రోజుల వ్యవధిలో రైతులు పోగొట్టుకుంటున్నారు. ఈ లంపి స్కిన్ డీసీజ్ వ్యాధిపై జిల్లా ఉన్నత పశు వైద్యాధికారులు దృష్టి సారించి మరింత ప్రమాదకరంగా మారకముందే సరైన చర్యలు తీసుకొని పక్కప్రాంతాలకు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. అలాగే చర్మవ్యాధి సోకిన పశువులకు ప్రభుత్వం నాణ్యవంతమైన వైద్యం అందించి సరిపడా మందులు సరఫరా చేసి మెరుగైన చికిత్సలు చేయాలని పాడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదే విషయమై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రామ్‌ను వివరణ కోరగా వెదురుకుప్పం మండలంలో లంపి స్కిన్ డీసీస్ సోకి పశువులు చనిపోతున్న విషయం తమ దృష్టికి రాలేదన్నారు.అయితే వెంటనే తమ పశు వైద్య అధికారులను పంపి మెరుగైన చికిత్సలు అందించి కావలసిన మందులు సరఫరా చేసేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఓటర్ల నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ : ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

విశాలాంధ్ర - చిత్తూరు: ఓటరు నమోదు కార్యక్రమం ఒక నిరంతర ప్రక్రియ, రాజకీయ పార్టీలలో అధికార యంత్రాంగం సమన్వయము చేసుకుని పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించాలని చిత్తూరు, తిరుపతి, కడప, అన్నమయ్య జిల్లాల ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రద్యుమ్న పి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో విలేకర ులతో ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఓటరు జాబితా సవరణలో రాజకీయ ప్రతినిధులతో సమావేశం కావాలని తెలిపారు. ఓటరు జాబితా లో మార్పులు, చేర్పుల విషయంలో వారికి తగిన సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. ఇందులో అభ్యంతరాలను ఉంటే స్వీకరించి వాటికి ఎన్నికల చట్టాలను అనుసరించి పరిష్కారం చూపాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ఓటరు జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాను తయారు చేయడంలో నియమింపబడిన అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా తప్పులకు తావు లేకుండా భాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. రాజకీయ నాయకులు బూత్ లెవల్‌లో ఏజెంట్‌లను నియమించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ప్రాముఖ్యమైన అంశమని, అధికారులు ఓటరు జాబితాను పకడ్బందీగా తయారు చేసుకోవడం ద్వారా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

ద్విచక్రవాహనాల వేలంతో రూ.3.99 లక్షలు ఆధాయం

విశాలాంధ్ర -కార్వేటినగరం: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా సారా తరలిస్తూ పట్టుబడిన ద్విచక్రవాహనాల వేలంలో రూ.3లక్షల99 వేల 600 ఆదాయం వచ్చిందని ఏఈఎస్ చంద్రశేఖరన్నాయుడు తెలిపారు. మంగళవారం ఎక్సైజ్ కార్యాలయం ఆవరణంలో వాహనాలను వేలం వేశారు. ఈ సందర్భంగా ఏఈఎస్ మాట్లాడుతూ కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం. శ్రీరంగరాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల్లో అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడిన 45 వాహనాలను వేలం వేయడంతో రూ. 3లక్షల 99 వేల 600 లు ఆదాయం వచ్చిందన్నారు. గ్రామాల్లో అక్రమ సారా తయారీలు, అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిసిన వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి అక్రమ వ్యాపారాలకు అడ్డు కట్ట వేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీ.ఐ నాగరాజు, ఎస్.ఐలు జయశంకర్, బాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

విత్తన శుద్ధిని రైతులు విధిగా పాటించాలి:ఏవో

విశాలాంధ్ర -కార్వేటినగరం: శెనగ రైతులు విత్తన శుద్ధిని విధిగా పాటించినప్పుడే పంట తెగుళ్లకు దూరమవుతుందని జిల్లా రీసోర్సు సెంటర్(డీఆర్సీ) ఎవా ప్రసన్నలక్ష్మి అన్నారు. జిల్లా వనరుల కేంద్రం (ఆత్మ) వారి సౌజన్యంతో మంగళవారం రాజులు కండిగ దళితవాడలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంటల సాగులో రైతులు సస్యరక్షణ తప్పక పాటించినప్పుడే నాణ్యమైన దిగుబడి సాధ్యమన్నారు. అనంతరం గ్రామ సమీపంలో ఓ రైతు సాగు చేసిన బొప్పాయి పంటను పరిశీలించి అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన పద్ధతులను రైతుకు వివరించారు. బొప్పాయి పంటకు వచ్చే పసుపు మోజాయిక్ తెగులును గుర్తించి ఆరంభంలోనే ఎకరానికి 8నుంచి 10 చొపసిన పసుపు రంగు జిగురుపల్లెలు ఏర్పాటు చేయడం ద్వారా తారమపురుగుల ఉధృతిని కూడా నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవొ గాయంత్రీ,రైతులు, పలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కౌన్సిలర్లు దృష్టి సారించాలి:చైర్మన్

విశాలాంధ్ర పుంగనూరు: పట్టణంలోని కౌన్సిల్ హాలు నందు మంగళవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీం భాష అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి సహకారంతో పట్టణ పరిధిలోని 30 వార్డులలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఈ అభివృద్ధి పనులపై వార్డు కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో కూడిన పనులను చేయించుకోవాలని కోరడం జరిగింది అనంతరం కౌన్సిలర్ అమ్ము మాట్లాడుతూ అజెండాలో ఉన్న అన్ని అంశాలు కు ఆమోదం తెలుపుతున్నామని తెలియజేశారు పట్టణ పరిధిలో రోడ్లు కాలువలు చేసేటప్పుడు వర్షపు నీరు కాలువలోకి వెళ్లిపోయే విధంగా రోడ్లు వేయాలని సూచించారు ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు కొండేటి నాగేంద్ర లలిత కుమారి కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి కౌన్సిలర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పై ఏనుగుల గుంపు దాడులు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని మణేంద్రం ,చింతకుప్పం గ్రామ శివార్లలోని పంట పొలాల పై ఏనుగులు దాడులు చేశాయి. సోమవారం రాత్రి మూడు ఏనుగులు గుంపు గ్రామ సమీపంలోని సుబ్రహ్మణ్యం కు చెందిన మొక్కజొన్న, మణేంద్రం లోని రఘుపతి చెందిన రాగులు , రామయ్య గౌడ్ కు చెందిన కొబ్బరి చెట్టు పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేయడమే కాక వ్యవసాయ పరికరాలు కూడా ధ్వంసం చేశాయి. అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు యదేచ్ఛగా గ్రామాల వైపు రావడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలో ఏదో ఒక గ్రామం వైపు నిత్యం వస్తుంటే అన్నదాతలకు అపారమైన నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తూతూ మంత్రంగా ఏనులను పారతోలి వదిలేస్తున్నారు. అటవీ లోతట్టు ప్రాంతంలో అవసరమైన మేత అందిస్తే పంట పొలాల వైపు రాకుండా నివారించవచ్చున్నారు. అలాగే గత ప్రభుత్వంలో చేపట్టిన కాలువల తవ్వకాలను మరమ్మత్తులు చేపట్టాలన్నారు. నష్టమైన పంటకు పరిహారం అందివ్వాలని బాధిత రైతుల కోరుతున్నారు.

అనుమానాస్పద మృతిపై డిఎస్పీ విచారణ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామానికి చెందిన తెదేపా వార్డు సభ్యుడు ఏలుమలై 30 అనుమానాస్పద స్థితిలో ఈనెల 26న మృతి చెందిన సంఘటన పై పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి విచారణ చేపట్టారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాష్ట్ర పోలీసు డిజిపికి ఏలుమలై మృతికి గల కారణాలు విచారించి చర్యలు చేపట్టాలని లేఖ రాయడం తో పోలీసు అధికారులు స్పందించి 89 పెద్దూరు గ్రామంలో మృతుని భార్య మరియు కుటుంబీకులను విచారించారు ఈ సందర్భంగా ఏలుమలై ను హత్య చేసి ఆటోలో తరలిస్తున్నట్లు ఎస్ గొల్లపల్లి నుంచి ననియాల ఎకో టూరిజం పరిసరాలకు మృతదేహాన్ని ఆటోలో తీసుకెళ్లారని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. అనంతరం న్యాయం చేస్తామని మృతుని కుటుంబీకులకు డిఎస్పి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మృతుని కుటుంబీకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొనేటిరాయుని కల్యాణోత్సవం

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని కీలపట్ల గ్రామంలో వెలసిన కొనేటిరాయుని కల్యాణోత్సవం బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు టీటీడీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. కల్యాణోత్సవంలో పాల్గొనువారు రూ300/ చెల్లించి సంప్రదాయ దుస్తులు ధరించి కల్యాణోత్సవం లో పాల్గొనాలని కోరారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని గుండుగల్ గ్రామంలో విద్యుత్ స్తంభం కులదానికి సిద్ధంగా ఉంది అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని మార్పు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం: ఎర్రవారిపాలెం నందు ఎరువుల విక్రయించి దుకాణం కళంగి ట్రేడర్ మరియు పిఎసిఎస్‌లను మండల వ్యవసాధికారి జి ఖాదర్ బాషా తనిఖీ నిర్వహించి ఎరువుల లభ్యత మరియు ఎరువుల బస్తా బరువు సరిగా ఉందా లేదా చూశారు. సొసైటీలో యూరియా మరియు 20:20:0:13 ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయి అని వ్యవసాయ అధికారి ఖాదర్బాషా తెలిపారు.

మార్కెటింగ్ శాఖ కార్యదర్శికి సన్మానం

విశాలాంధ్ర-చిత్తూరు: మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శిని మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చిత్తూరు మార్కెట్ కమిటీ సంబంధించి మంగసముద్రం వద్ద నిర్మిస్తున్న భవనాలకు నిధులను మంజూరు చేయాలని, చిత్తూరులోని రైతు బజార్‌కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే నిర్వహణ వ్యయం తగ్గుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో మామిడి సీజన్ లోగా కార్యకలాపాలు నిర్వహించే విధంగా మంగసముద్రం వద్ద నిర్మిస్తున్న మార్కెట్ కమిటీ పనులను వేగవంతం చేసేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆ పనులను తొందరగా అయ్యేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపంలోనే కొమరగిరి కొండపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం, కార్వేటినగరం మండలాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె కేశవరెడ్డి కమిటీ సభ్యులు కుమార్ ఆచారి, పైని రెడ్డి, కుప్పారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం మంగళంపేటలో మంగళవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డి కుమారి మాట్లాడుతూ తిరుపతిలో టాటా ట్రస్ట్ వైద్య సేవలను అందిస్తున్నదని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుంచె లక్ష్మీపతి ,వైద్య అధికారి భార్గవ్, వైద్య సిబ్బంది మెహతాజ్, అమ్ములు ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం వైసీపీ పరిశీలకులుగా రెడ్డి ఈశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం వైసీపీ సీనియర్ నాయకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి ని అనంతపురం జిల్లా హిందూపురం పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. పరిశీలకులుగా నియమితులైన రెడ్డి ఈశ్వర్ రెడ్డికి వైస్ ఎంపీపీ రాశి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

భగవద్గీత పోటీలు

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక బసవేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో డిసెంబర్ 3వ తేదీ శనివారం 6:30 నుండి ఎనిమిది గంటల 30 నిమిషాల వరకు భగవద్గీత పోటీలు నిర్వహిస్తామని దివ్య జ్యోతి స్వరూపం బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో మహేశ్వర ధ్యాన యోగ సైన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా భగవద్గీత పోటీలు నిర్వహిస్తామన్నారు.ఈ పోటీలలో 15 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

టీడీపీ నాయకుల సంతాపం

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు పట్టణం గుడియాత్తం రోడ్డు ముని పాపన్న వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్ తల్లి లక్ష్మి కాంతమ్మ మృతికి స్థానిక టీడీపీ నాయకులు తమ సంతాపాన్ని తెలియజేశా రు.ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబీకులను నాయకులు పరామర్శించారు. సంతాపాన్ని తెలియజేసిన వారిలో ఆర్‌వి. బాలాజీ, బ్రహ్మయ్య, ఖాజాపీర్,కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజ్, మదన్,కోటేశ్వర్, లోకేష్ ఆచారి, శ్రీనివాసులు, విజయ్, రహీం, నదీం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ విజయవంతంపై ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: మదనపల్లెలో బుధవారం సీఎం సభను విజయవంతం చేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ .ఎస్ రెడ్డి ప్రకాష్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం సభను విజయవంతం చేయడానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. ఏ షూకూర్, ఎంపిటిసి రెడ్డి అహ్మద్, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, వార్డు మెంబర్లు షాహిన ,మహేష్, రహం తుల్లా తదితరులు పాల్గొన్నారు.

చంగల్‌రాయ రెడ్డికి మృతికి డిప్యూటీ సీఎం నివాళులు

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం: మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చంగల్ రాయల్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి మరియు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చంగల్ రాయల్ రెడ్డి పార్టీ గెలుపొందుటకు ఎనలేని కృషి చేశారని, నేడు రోడ్డు ప్రమాదంలో మరణించడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకుంటూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కన్నీటి పర్వతమయ్యారు. మరియు ప్రభుత్వం తరఫున వారి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని త్వరగా చేదించాలని పోలీసులుకు ఆదేశించారు.ఈ కార్యక్రమానికి జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, సర్పంచ్ ధనుంజయులు, ఎంపీటీసీ సభ్యులు ఆదిలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవడంలో మాట తప్పిన ప్రభుత్వం
డిసెంబర్‌లోగా బకాయిలు చెల్లించకుంటే మూల్యం తప్పదు

విశాలాంధ్ర - తిరుపతి:30 గంటల ధర్మాగ్రహ నిరవధిక దీక్షలు విరమణ సందర్భంగా గౌరవాధ్యక్షులు టి.జనార్ధన్ రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల ముందు చేసిన వాగ్దానం విస్మరించిందని దానికి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టి. జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన 30 గంటల ధర్మాగ్రహ నిరాహారదీక్షలో పాల్గొన్న నాయకులకు ఆయన నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం 43 నెలలైనా అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నెరవేర్చనందున 2023 జనవరి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించాడు. అలాగే రాష్ట్రంలో 10,000 మంది లబ్ధిదారులు అగ్రిగోల్డ్ వెంచర్ల లో స్థలాలకోసం డబ్బులు చెల్లించారని సత్వరం వారందరికీ రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులు చెల్లించాల్సిన బకాయిని రెండు, మూడు రెట్లు పైగా ఉన్నందున సమస్యను పరిష్కారం చేస్తే ప్రభుత్వ ఖజానాకు సైతం నిధులు మిగులుతాయని తెలిపారు. ఈ సందర్భంగా 30 గంటల పాటు దీక్షలో పాల్గొన్న అందరిని పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెల్లంకొండ శ్రీనివాసులు, ఉమా శంకర్, రాష్ట్ర నాయకురాలు జయంతి,కృష్ణదేవరాయ, ఐజినాయుడు, దేగా సుబ్రహ్మణ్యం, రెడ్డి కుమార్, ఫణి కుమార్, వెంకటేష్, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులను కలిసిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు శ్రీకాళహస్తిలోని ఆయా శాఖల ఉన్నత అధికారులను కలిసి హ్యూమన్ రైట్స్ గురించి తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున మంగళవారం శ్రీకాళహస్తిలోని కొందరు ఉన్నత అధికారుల దగ్గరికి వెళ్లారు. ఇందులో భాగంగా మొదటిగా శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీస్ కి వెళ్లి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ ను కలిసి హ్యూమన్ రైట్స్ గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మీ సంస్థ యొక్క సహాయ సహకారాలకు చాలా సంతోషమని, నా వంతు సహాయమును, శ్రీకాళహస్తి మున్సిపాలిటీ నుంచి ఏమైనా మీకు కావాల్సినటువంటి సహాయ సహకారాలు కూడా మీకు అందిస్తానని తెలియజేశారు. ఇలాంటి వారు అనేకమంది రావాలని, అనేక మందికి సహాయం చేయాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు తిరుపతి డిస్ట్రిక్ ప్రెసిడెంట్ నలుగురు రవికుమార్, శ్రీకాళహస్తి మండలం అండ్ టౌన్ ప్రెసిడెంట్ మద్దిలనాగరాజు, వైస్ ప్రెసిడెంట్ బాలు, మన హ్యూమన్ రైట్స్ సభ్యులు టి. కరుణాకర్, పి. నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే రాయలసీమ అభివృద్ధి : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే రాయలసీమ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. రేణిగుంటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం రాయలసీమ స్థాయి తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రాయలసీమ సమస్యలపై మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు. తెలుగుదేశం హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనులు కూడా ఆపేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమకు వచ్చిన పరిశ్రమలు కూడా వైసీపీ నేతల విధానాలతో ఇతర ప్రాంతాలకు వెళ్లి పోయాయని సుధీర్ రెడ్డి చెప్పారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్క శ్రీకాళహస్తి నియోజక వర్గానికే 38 పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇవే కాకుండా రాయలసీమ జిల్లాలకు ఎన్నో కీలక పరిశ్రమలు తెప్పించిన ఘనత చంద్రబాబుది అన్నారు. గతంలో కొన్ని జిల్లాలకే పరిమితమైన ఫ్యాక్షనిజం వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు కూడా పాకిందన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో ఇటీవల కాలంలోనే మూడు హత్యలు జరగడం ఇందుకు ఉదాహరణ అని ఆయన చెప్పారు. వైసీపీ నేతలు అభివృద్ధిని పక్కన పెట్టి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమాలను ప్రశ్నించే వారిపై పోలీసుల సాయంతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన చెప్పారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని అపుడు ఈ ఆగడాలకు అన్నింటికీ వడ్డీతో సహా బాకీ చెల్లిస్తామన్నారు. ఇక రాయలసీమ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీనే శరణ్యమన్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీని పక్కన పెట్టి రాయలసీమ ప్రజలు టీడీపీకి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ స్థాయి పలువురు కీలక నేతలు పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు: న్యాయమూర్తి లోకనాథం

విశాలాంధ్ర - గూడూరు : కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని అడిషనల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ లోకనాథం అన్నారు. మంగళవారం గూడూరు సిరామిక్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే కృషి పట్టుదలతో ముందుకు సాగాలని అంతేకాకుండా మనం ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అరవ పార్వతయ్య, మహబూబ్ బాషా, హరినాథ ప్రసాద్, ప్రిన్సిపల్ రవికిష్ణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయశాఖ అధికారి సుధాకరరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎరువుల నిల్వలో వ్యత్యాసం ఉండకూడదన్నారు. ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసే ప్రతి రైతుకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, పురుగుల మందులు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలన్నారు. ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

రేపటినుండి బ్రేక్ దర్శన సమయం మార్పు

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు ఒకటో తేదీ నుంచి ప్రయోగాత్మకంగా బ్రేక్ దర్శన సమయాన్ని ఉదయం 8 గంటలకు మారుస్తున్నట్టు టిటిడి తెలియజేసింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో రాత్రివేళ వేచి ఉండే భక్తులకు ఉదయం త్వరితగతిన దర్శనం కల్పించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది.ఈ కారణంగా భక్తులు ఏరోజుకారోజు తిరుపతి నుండి తిరుమలకు చేరుకుని బ్రేక్ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా తిరుమలలో గదులపై ఒత్తిడి తగ్గే అవకాశముంది. అలాగే శ్రీవాణి ట్రస్టు దాతల కోసం తిరుపతిలోని మాధవం విశ్రాంతి గృహంలో బుధవారం ఉదయం 10 గంటలకు టికెట్ కౌంటర్ ప్రారంభించనున్నారు. ఇకపై శ్రీవాణి ట్రస్ట్ దాతలకు తిరుపతిలోనే ఆఫ్ లైన్ టికెట్లు కేటాయిస్తారు. గదులు కూడా అక్కడే మంజూరు చేస్తారు.

25ఎర్రచందనం దుంగలు స్వాధీనం : స్మగ్లర్లు అరెస్టు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి సమీపంలోని కరకంబాడి అటవీ ప్రాంతంలో 25ఎర్రచందనం దుంగలతో పాటు నలుగురు తమిళ స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అధ్వర్యంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ మేడా సుందరరావు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానంద, ఆర్ఎస్ఐ అలీబాషా టీమ్ సోమవారం రాత్రి నుంచి తిరుపతి రేంజి కరకంబాడి అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టింది. వీరు తిమ్మినాయుడు పాలెం బీట్, యనమలబొంద వద్ద స్మగ్లర్లు తారసపడ్డారు. టాస్క్ ఫోర్సు సిబ్బందిని వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, దుంగలు పడేసి పారిపోయారు. వీరిలో నలుగురు స్మగ్లర్లను పట్టుకోగలిగారు. వీరు తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకాకు చెందిన ఎ.మహేష్ (30), ఎం.గోవిందరాజు (24), కే. గోవిందన్ (37), బీ.కొప్పుస్వామి (3))లుగా గుర్తించారు. వీరిని అరెస్టు చేసి అక్కడ పడి ఉన్న 25ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

గ్రామ పంచాయతీ సర్పంచులను అరెస్టు చేయడం సిగ్గు చేటు
సంఘీభావం తెలిపినా అరెస్టులేనా ? ఇదెక్కడి ప్రజాస్వామ్యం -సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి సూటి ప్రశ్న

విశాలాంధ్ర - తిరుపతి: గ్రామ సర్పంచుల న్యాయమైన డిమాండ్ కోసం తిరుపతికి వచ్చిన సర్పంచులను పోలీసుల అత్యుత్సహం తో అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి తీవ్రంగా ఖండించారు.మంగళవారం స్థానిక అలిపిరి గరుడ సర్కిల్ వద్ద సర్పంచుల పాద యాత్ర కు సంఘీభావం తెలపడానికి వచ్చిన సీపీఐ నాయుకులను అక్రమంగా అరెస్టు చేసి అలిపిరి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పేవి శ్రీరంగ నీతులు చేసేది ఇంకో రకం అన్న సామెత లెక్కన పాలన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం మన రాష్ట్రంలో 12, 918 గ్రామ పంచాయతీల కు 8600 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేస్తే దొడ్డి దారిన సర్పంచులు అనుమతులు లేకుండా డ్రా చేసి విద్యుత్ బకాయిలకు దారి మళ్లించడం సిగ్గు చేటు అని తీవ్రంగా తప్పుపట్టారు. గ్రామాల అభివృద్ధి పూర్తిగా లేక పోవడంతో గ్రామ పంచాయతీల సర్పంచులు గ్రామాల్లో తిరగలేని పరిస్తితి దాపురించిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సర్పంచుల బాధలు దేవుడికి చెప్పుకోడానికి తిరుమల కొండ కు పాదయాత్రతో వస్తె వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఉన్న సర్పంచులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాభ్యుద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె. రాధాకృష్ణ, బి. నదియా, ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీరాములు , నగర కార్యదర్శి ఎన్‌డీ రవి, కె. పద్మనాభ రెడ్డి, ఎపి బాల, సీ హెచ్ శివ కుమార్, ప్రమీల, అఖిల తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా నవీకరణ పకడ్బందీగా చేపట్టాలి: రోల్ అబ్జర్వర్ ప్రద్యుమ్న

విశాలాంధ్ర - తిరుపతి : ప్రత్యేక ఓటర్ల సవరణ అన్నది ప్రతి సంవత్సరం ఎప్పటికప్పుడు నవీకరణ కోసం చేపట్టే కీలక కార్యక్రమమని ఎలెక్టరోల్ అబ్జర్వర్ పి.ఎస్.ప్రద్యుమ్న అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక ఓటర్ల సవరణ 2023 పై ఎలెక్టరోల్ అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, డిప్యూటీ ఎన్నికల అధికారి మరియు జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ, రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఇఆర్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎస్.ఎస్.ఆర్. 2023 వివరిస్తూ జిల్లాలో ప్రీ రివిజన్ కార్యక్రమం ఆగష్టు 4 నుండి ప్రారంభించామని ఈ నెల 9 న ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ జాబితా ను ప్రకటించామని డిసెంబర్ 8 వరకు అభ్యంతరాలను స్వీకరించి 2023 జనవరి 5 న పూర్తి స్థాయి ఓటర్ల జాబితా ప్రకటించనున్నామని వివరించారు. జిల్లాలో 7 నియోజకవర్గాలకు సంబందించి మొత్తం ఓటర్లు 17,29,745 మంది ఉన్నారని 2,112 పోలింగ్ కేంద్రాలు కలవని వివరించారు. ఎలెక్టరోల్ అబ్జర్వర్ పిఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ సమయంలో బిఎల్‌ఓలు, బిఎల్ఎలు సమన్వయంతో పనిచేయాలని అప్పుడే ఖచ్చితమైన ఓటర్ల జాబితా సిద్ధమై ఎన్నికల సమయంలో సమస్యలు తగ్గుతాయనేది గుర్తించాలని అన్నారు. బి.ఎల్.ఓ. లుగా సచివాలయ సిబ్బంది నియామకం జరిగిందని గతంలో అంగన్వాడీ వర్కర్లు బి.ఎల్.ఓ లు గా ఉండేవారని అన్నారు. ప్రస్తుతం ఉన్న బి.ఎల్.ఓ.లు దాదాపు విద్యావంతులు అయినందున వారికి శిక్షణ ఇచ్చి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జాబితా సిద్ధం చేయాలని సూచించాలని అన్నారు. జిల్లాలో ఆధార్ లింకేజ్ 62 శాతంగా ఉందని ఆధార్ అనుసంధానం వల్ల ప్రస్తుతం పథకాలలో బోగస్ లబ్దిదారులను తొలగించినట్లే డూప్లికేట్ ఓటర్లను సాఫ్ట్వేర్‌తో తొలగించడానికి వీలు ఉంటుందని ఇది ఒక ఖచ్చితమైన ఓటర్ల జాబితాకు నిదర్శనంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల విధులలో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు వాలింటర్లను ఎట్టి పరిస్థితులలో వినియోగించరాదని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధులు బిఎల్ఏల నియామకం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, నియోజకవర్గ ఈఆర్‌ఓలు గూడూరు- కిరణ్ కుమార్, సూళ్ళూరుపేట రోజ్ మాండ్, వేంకటగిరి శ్రీనివాసులు, చంద్రగిరి కనకనరసారెడ్డి, తిరుపతి అనుపమఅంజలి, శ్రీకాళహస్తి-రామారావు,సత్యవేడుశ్రీనివాసరావు,ఏఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

హమాలీలను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలి

విశాలాంధ్ర - రేణిగుంట : ఐఎంఎఫ్ఎల్ డిపో కార్మికులకు నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని ఎ.ఐ.టి.యు.సి. నాయకులు డిమాండు చేసారు. ఏపీ బేవరేజెస్ ఐఎంఎఫ్ఎల్ డిపో నందు డిపో కార్మికులు రెండవ రోజు నిరసన కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగ సిపిఐ మండల కార్యదర్శి జే.వి. చలపతి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, అధ్యక్షులు కార్తిక్ మాట్లాడుతూ ఐఎంఎఫ్ఎల్ డిపో కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎగుమతి దిగుమతి కూలీ రేట్లను పెంచాల్సి ఉందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయిన కూడా కూలీ రేట్లను పెంచలేదన్నారు. ఈఎస్ఐ., పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, కార్మికులను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని డిమాండు చేశారు. బాక్స్ కు ఏడు రూపాయల నుండి పది రూపాయలకు పెంచాలని డిమాండ్ చేసారు. పై సమస్యలను పరిష్కరించలేని పక్షంలో రోజు వారీగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టి కూలి రేట్లను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు పాల్గొన్నారు.

దువ్వూరు బాలచంద్రారెడ్డికి కీలక పదవి

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: సూళ్లూరుపేట చెంగాళమ్మ అమ్మవారి దేవాలయం పాలకమండలి ఛైర్మన్ దువ్వూరి బాలచంద్రారెడ్డి కి పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలను అప్పగించింది. కోవూరు నియోజకవర్గ పరిశీలకులుగా ఆయనను నియమించారు. పార్టీ ఆవిర్భావం నుంచి బాల చంద్రారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ నియామకం చేపట్టారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దువ్వూరు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తనపై నమ్మకం ఉంచి కోవూరు నియోజకవర్గం పరిశీలకులుగా నియమించినందుకు నా శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పాటుపడతానని తనకు ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల రూపొందించిన సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవలసిన అవసరం ఉందని కల్లివెట్టు పరిస్థితి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య అన్నారు. పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు ఒబ్బు ప్రసాద్, వాణీల ఆధ్వర్యంలో విద్యార్థులచే తయారు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రయోగాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలకు పదునుపెట్టే ఈ ప్రదర్శన పాఠశాల స్థాయిలో అందుబాటులో ఉన్న వనరులతో ఆకట్టుకునేలా ప్రయోగాలను విద్యార్థులు చేయడం ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

పేర్నాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-కోట: తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ మండలంలోని పలు ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మనసున్న వ్యక్తి పేదల పక్షపాతి పేర్నాటికి మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీలకతీతంగా గ్రాడ్యుయేట్ అభ్యర్థులను, నాయకులను కలిసి అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో పేర్నాటి యూత్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కమిషనర్ నుండి నియామక పత్రం అందుకున్న
అర్చక సలహా మండలి సభ్యులు

విశాలాంధ్ర - చిట్టమూరు : మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పుట్టా రామకృష్ణారెడ్డిని కలిసి నియామక ఉత్తర్వులను అందుకున్నారు.రాష్ట్రంలోని 26 జిల్లాలకు, జిల్లాకు ఇద్దరు చొప్పున అర్చక సమాఖ్య ప్రతినిధులను అర్చక సలహా మండలి సభ్యులుగా ఎంపిక చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా నుండి ఎంపికైన దీవి అనంతబాబు అసిస్టెంట్ కమిషనర్ పుట్టా రామకృష్ణారెడ్డిని కలిసి నియామక పత్రాలను అందుకున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా దీవి అనంతబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దేవాలయాల అర్చకుల సమస్యలను గురించి మాట్లాడినట్లు, ఈ సందర్భంగా ఐదు లక్షల లోపు ఆదాయం గల అర్చకులకు ఆరోగ్యశ్రీ కార్డులను దేవాదాయ శాఖ ద్వారా అందించనున్నట్లు, గృహ సౌకర్యం లేని అర్చకులకు స్థలాలను ఇప్పించి గృహ నిర్మాణం కోసం లోన్లను కూడా మంజూరు చేయనున్నట్లు, ఆర్థిక సౌలభ్యం లేని దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం ద్వారా ఆర్థిక సౌలభ్యాన్ని అందించనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాం సుబ్రమణ్య స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి శశాంక్ కుమార్, తిరుపతి జిల్లా అర్చక సమాఖ్య ప్రతినిధి ఎన్ శేషాచల శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలిని రాజీ పొమ్మనలేదు: డీఎస్పీ

విశాలాంధ్ర- చంద్రగిరి: చంద్రగిరిలో జరిగిన సంఘటనకు సంబంధించి బాధితురాలిని నేను రాజీ పొమ్మని చెప్పలేదని వెస్ట్ డీఎస్పీ నర్సప్ప తెలిపారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి అమ్ముతున్న నవీన్ రెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు తాను విచారణ కోసం ఇక్కడికి రావడం జరిగిందని చెప్పారు. బాధితులను విచారణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బాలిక గంజాయి తాగిందా లేదన్న విషయంపై డాక్టర్ తనిఖీకి పంపడమైనదని చెప్పారు. గంజాయి కేసుతోపాటు, నవీన్ కుమార్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసు చట్టపకారంగా నమోదు చేయడం జరిగిందని, పక్కదోవ పట్టడం లేదని ఓ విలేకరుడికి ప్రశ్నకు సమాధానం చెప్పారు. అలాగే తాను బాధితురాలిని రాజీ పొమ్మని చెప్పలేదని, ఆమె ఫోన్ కి ఫోన్ చేసి జరిగిన విషయం తెలుసుకున్నానని వివరణ ఇచ్చారు. బాధితురాలు ఫోన్లో నా వాయిస్ రికార్డింగ్ ఉంటే బయట వినండి. లేదా నేను నా ఫోన్ లో రికార్డు అయిన వాయిస్ ను వినిపిస్తానని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో చంద్రగిరి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర - పెళ్లకూరు:సర్పంచుల 14, 15 ఫైనాన్స్ నిధులను ప్రభుత్వం సర్పంచ్ అకౌంట్లో నుంచి ప్రభుత్వం తీసుకున్నది సర్పంచులు గ్రామాలలో ఏ పని చేయలేక ఇబ్బందులు పడుతున్నాగా వారిని గెలిపించిన గ్రామస్తులు కనీసం పని కూడా చేయలేకపోతే ఎందుకని అడగగా వారు సమాధానం చెప్పలేక ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన పనికి సర్పంచులు బలవతున్నారని సర్పంచులు అలిపిరి నుండి తిరుమల కి పాదయాత్ర చేస్తుండగా చంద్రగిరి పోలీస్ స్టేషన్లో సర్పంచులు అందరిని బంధించడం జరిగింది. ప్రభుత్వ వైఖరి సరికాదని సర్పంచులందరూ పేర్కొనడం జరిగింది. చెక్ పవర్ ఉన్నంత మాత్రాన నిధులు లేకపోతే సర్పంచి గ్రామానికి ఏ మాత్రం న్యాయం చేయాలని సర్పంచులు విన్నవించుకున్నారు పాదయాత్ర చేస్తున్న గా పోలీసుల అడ్డుకోవడం సరికాదని ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సర్పంచులు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి 14 15 ఫైనల్స్ అకౌంట్లో జమ చేయాలని ప్రభుత్వానికి మనం చేసుకుంటున్నాము.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు అనే నినాదంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో భానుజ, భూపేష్, ఈశ్వరి... జూనియర్స్ లో రుచిత, నీరాజకుమారి, కీర్తన మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కత్తి రాజేశ్వరి, ఉపాధ్యాయులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

సమ సమాజ సాధనే ధ్యేయం: ఏపియం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆడ మగ సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సమ సమాజం సాధనే ధ్యేయమని వై.యస్.ఆర్. క్రాంతి పథం ఏపియం మునెయ్య అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని సుబ్బానాయుడుకండ్రిగ గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో లింగ వివక్షతపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వై.యస్.ఆర్. క్రాంతి పథం ఏపియం మునెయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో ముందుకు పోతున్నారన్నారు. సర్పంచ్ సుబ్బమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నదని, సర్పంచ్లలో కూడా అత్యధికంగా మహిళలు ఎంపిక కావడం జరిగిందని, తద్వారా లింగ వివక్షత రూపుమాపాలన్నారు. పంచాయతీ కార్యదర్శి భానుప్రియ మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత స్థాయి కలిగిన రాష్ట్రపతి పదవి మహిళ ఐన ద్రౌపది ముర్ముగా ఎంపిక కావడం మహిళలు సాధించిన విజయం అని, అలాంటిది లింగ వివక్షత నిర్మూలన చేయడం మహిళలుకు పెద్ద కష్టమైన పని కాదని ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీ, విఓఏ ఆదినారాయణ రెడ్డి మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత యోగా తరగతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలోని యూనియన్ బ్యాంకు మిద్దెపై శ్రీ శివసాయి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా తరగతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకురాలు ఐలం సుజాత కోరారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ తరగతులు ప్రతిరోజూ ఉదయం 6నుంచి 7 గంటల వరకు సాయంత్రం 5.30 నుంచి 6.30గంటల వరకు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ తరగతులకు స్త్రీ, పురుషులు ఇరువురూ పాల్గొనవచ్చున్నారు. తరగతులకు హాజరయ్యే వారు యోగా మ్యాట్, వాటర్ బాటిల్, సౌకర్యము గల దుస్తులతో హాజరు కావాలని సుజాత విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 91333 90724 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆమె కోరుకున్నారు.

మహిళా సమైక్య నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీ పరిధి 14 వ వార్డు కాసిపేట ఏరియాలో మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మహిళా సమాఖ్యజిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి చెంచమ్మ, బి నదియా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి నదియా మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మహిళలపై, బాలికలపై అత్యాచారాలు అఘాయిత్యాలు నిత్యం జరుగుతున్నాయని అన్నారు. నిర్భయ, దిశ చట్టాల జాడ ఎక్కడని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని ప్రభుత్వం తక్షణమే చర్యతీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తిరుపతి జిల్లా అధ్యక్షులు చెంచమ్మ మాట్లాడుతూ మహిళల కోసంఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు ప్రయోజనం లేదని అన్నారు. చట్టాలు సక్రమంగా అమలు చేయనంత కాలం, మహిళలకు న్యాయం జరగదని అన్నారు. అనంతరం కాసిపేట ఏరియాలో మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక జరిగింది.నూతన కమిటీ సి.హెచ్. భాగ్యమ్మ అధ్యక్షులు ఆర్.వాణి ఉపాధ్యక్షులు ఎం.మమత ఉపాధ్యక్షులు బి.లక్ష్మి కార్యదర్శి సుబ్బమ్మ సహాయ కార్యదర్శి వి.వెంకట రమణమ్మ సహాయ కార్యదర్శి శుభ రత్నమ్మ కోశాధికారి తదితరులతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య పాల్గొని మహిళల్ని ఉద్దేశించి ప్రసంగించారు వారు మాట్లాడుతూ ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన అక్కడ మహిళా సమాఖ్య అలాగే సిపిఐ వారికి అండగా ఉండి వారి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుందన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : మురళి వర్ధంతి సందర్భంగా ఆయన భార్య కల్పన, కుటుంబ సభ్యుల దాతృత్వంతో గూడూరు పట్టణ గమల్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేప్మా, మునిసిపాలిటీ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు మంగళవారం మధ్యాహ్నం భోజనం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పెంచలమ్మ, హసీనా, యునైటెడ్ ఫోరమ్ గౌరవ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, వసతి గృహ సిబ్బంది కలీమ్, రాహుల్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఎరువులు, పురుగుమందులు దుకాణాలను గూడూరు సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి నాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్ నిల్వలు, ఈ పాస్ మిషన్ స్టాక్ నిల్వలు తేడా ఉండడం వలన సుమారు రూ.88, 200రూపాయల విలువగల ఎరువుల అమ్మకాలు నిలిపివేసినట్లు తెలిపారు. ప్రతి డీలరు రైతు కొనుగోలు చేసిన తరువాత తప్పనిసరిగా రైతుకు బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. ఎంఆర్పీ ధరల ప్రకారమే ఎరువులు అమ్మాలన్నారు. లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

పెంచలయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చేయూత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం అశోక్ నగర్ లో మంగళవారం నావూరు పెంచలయ్య మృతిచెందారు. కుటుంబానికి, మాజీ ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయ ఇంచార్జ్ పరిమళ రాజేష్ ఆర్థిక సహాయం అందించారు.